# పీతాంబర్ నాయకత్వం..‘చిరో’ తెగ తిరుగుబాటు

**బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లు**

**భారతీయ సామాజిక వ్యవస్థలో అనాదిగా గిరిజనులు ముఖ్య పాత్ర పోషించారు. అడవి సంపదను తమ తల్లిగా, ఆస్తిగా నమ్మి బతికిన గిరిజనులు దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్రిటిష్ పరిపాలన వల్ల అనేక కష్టాలకు గురయ్యారు. ఆ వివరాలు సంక్షిప్తంగా...**



- 1857కు పూర్వం దేశంలో ఉన్న ప్రధాన ట్రైబల్ తెగల్లో ‘కోలి’ (మహారాష్ట్ర) తమల్, చిరో, బొగటా (చోటానాగపూర్), మెంటి (అసోం), కోల్ (బీహార్), నాయక్ (గుజరాత్), ఖోండ్‌లు (ఒడిశా), సంతాల్ (బీహార్) పేర్కొనదగినవి. వీరు కంపెనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు చేశారు.
- కంపెనీ అధికారులు చేసిన అటవీ చట్టాలు, వారి భూమిశిస్తు చట్టాలు గిరిజనుల స్వేచ్ఛను భంగపరిచి ఆదాయాన్ని దెబ్బతీశాయి. తండాల అధిపతులను తొలగించి వారి స్థానంలో గిరిజ నేతరులైన సిక్కులను, ముస్లింలను, పెత్తందార్లను బ్రిటిష్‌వారు నియమించి గిరిజన సంప్రదాయ పరిపాలనను విచ్ఛిన్నం చేశారు.
- బ్రిటిష్ పాలనలోకి మరాఠా ప్రాంతంలోని ‘కోలి’ తెగ గిరిజనులు 1784-85లో తొలిసారిగా తిరుగుబాటు చేశారు. ఫ్రెంచి విప్లవం జరిగిన సంవత్సరంలోనే అంటే 1789లో ‘చోటా నాగపూర్’ ప్రాంతంలోని ‘తమల్ తెగ’ గిరిజనులు అక్కడి కంపెనీ చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- ఒడిశాలోని ఖోండ్ గిరిజనులు అనాదిగా నరబలిని, శిశు హత్యలను తమ ఆచారంగా నిర్వహించేవారు.
- 1846కు ముందు ప్రభుత్వం వీటిని నిషేధిస్తూ చట్టాలు చేసింది. దీన్ని వ్యతిరేకిస్తూ ఖోండ్‌లు 1846-48 మధ్య కాలంలో తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు ఖోండ్ రాజైన ‘సామ్ బిసాయ్’ నేతృత్వం వహించాడు.
- బ్రిటిష్‌వారు నియమించిన గిరిజనేతర అధికారులు బీహార్‌లోని ‘సంథాల్’లు తిరుగుబాటు చేశారు.
- 1857లో దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుబాటు ప్రారంభం కాగానే పలమౌ, రాంచీ, హజారీబాగ్ ప్రాంతంలో పీతాంబర్ నాయకత్వంలో ‘చిరో’ తెగ గిరిజనులు భారీ తిరుగుబాటు లేవదీశారు.

**బిల్ గిరిజనుల తిరుగుబాటు (1817-19)**

- లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా పని చేస్తున్న రోజుల్లో ఖాందేష్ ప్రాంతంలో నివసించే బిల్ తెగ గిరిజనులు బ్రిటిష్ కంపెనీ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- రెండో బాజీరావ్, అతని సేనాధిపతి ‘త్రియంబిజ్ జీ డాంగ్లియా’ బిల్ తెగ వారిని రెచ్చగొట్టారని బ్రిటిష్‌వారు ఆరోపించారు.
- బర్మా యుద్ధంలో బ్రిటిష్ సేనలకు ఎదురుదెబ్బ అనంతరం మరోసారి 1824-25లో ‘బిల్’లు సేవారాం నేతృత్వంలో 1846 వరకు మరోసారి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.

**రమోసీ తెగ తిరుగుబాట్లు (1822)**

- దేశంలోని పశ్చిమ కనుమల్లో నివసించే ఆటవిక, గిరిజన తెగల్లో రమోసీలు, చిత్తూర్ సింగ్ నాయకత్వంలో 1822లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు.
- సతార పరిసరాల్లో దాడులు చేసి బీభత్సం సృష్టించారు. కానీ బ్రిటిష్ సైన్యాలు వీటిని అణచివేశాయి.

**కోల్ గిరిజనుల తిరుగుబాటు (1831-32)**

- కోల్ తెగకు చెందిన గిరిజనులు బీహార్‌లోని రాంచీ సింగ్‌భమ్, హజారీబాగ్, పలమౌ ప్రాంతాల్లో ఈస్టిండియా కంపెనీ పాలనకు ముందు భూమిపై హక్కును కోల్ తెగ పెద్దలైన ‘ముండాలు’ చెలాయించేవారు. కానీ కంపెనీ గిరిజనేతరులకు, పెత్తందార్లకు హక్కులను ఈ ప్రాంతాలపై కట్టబెట్టింది. దీనికి వ్యతిరేకంగా గిరిజనులు 1831-32లో తిరుగుబాటు లేవదీశారు.
- కోల్ తిరుగుబాటుకు రాంచీ ప్రధాన కేంద్రంగా సింగ్‌భమ్, హజారీబాగ్, పలమౌ కోల్ దాడులకు గురయ్యాయి.
- కోల్ హింసాత్మక చర్యలు అదుపు తప్పడంతో కంపెనీ అధికారులు ఈ ప్రాంతాల్లో సైనిక చర్యను ప్రారంభించింది.
- 1832 మార్చి నాటికి కోల్ తిరుగుబాటును పూర్తిగా అణచివేయడం జరిగింది.

**ముండా తిరుగుబాటు (చోటా నాగపూర్)**

- ఉత్తర ప్రాంతపు మైదానాల నుంచి వస్తున్న ‘జాగీర్దారులు’, ‘ఠికాదారులు’ తమకు సంప్రదాయకమైన ‘ఖుంత్‌కట్టి’ భూ వ్యవస్థను ఇంగ్లిష్‌వారు నిర్మూలింపజేయడం వీరు గమనించారు.
- గిరిజనులు బిర్సా ముండా నాయకత్వంలో తిరుగుబాటు చేసి పరాజయం పాలయ్యారు. బిర్సా ముండా బందీ అయి తర్వాత జైలులోనే మరణించాడు.
- అయితే 1908 చోటానాగపూర్ కౌలుదారీ చట్టం ఆలస్యంగా అయినా ‘ఖుంత్‌కట్టి’ హక్కును గుర్తించి ‘బెత్ బెగరీ’ నిషేధించింది.

**ఏపీలో గిరిజన తిరుగుబాటు**

- ప్రాచీన మధ్య యుగాల్లో ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతంలోప్రస్తుత శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరిలో నిజాం రాజ్యంలోని ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో అధికంగా గిరిజనులు నివసించేవారు.
- ఏపీలోని ఈ గిరిజన తెగలు మధ్య యుగంలో స్వేచ్ఛాయుతమైన, నిజాయితీ గల జీవితాన్ని గడిపారు. ఆంధ్ర దేశాన్ని కాకతీయ, రెడ్డి, విజయనగర, కుతుబ్‌షాహీల వంశాల పాలకులు వీరి ఆంతరంగిక, జీవన, సామాజిక, మతాచారాల్లో జోక్యం కలిగించుకోలేదు. వారి అడవి హక్కులకు భంగం కలిగించలేదు.
- కానీ భారతదేశంపై బ్రిటిష్‌వారి సార్వభౌమాధికారం నెలకొల్పబడిన తర్వాత వీరి జీవనం దుర్లభమైంది. వారి స్వేచ్ఛ దెబ్బతింది. చివరకు విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లో స్థానిక గిరిజనులు పరదేశీ ప్రభుత్వ క్రూర చట్టాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లేవదీశారు.

**రంపా విప్లవం (1879)**

- మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగు ప్రాంతాల్లో రంపా గ్రామం (ఏజెన్సీ ప్రాంతం). ఇక్కడి గిరిజనుల తిరుగుబాటుకు అతిముఖ్య కారణం ఆంగ్లేయుల క్రూరమైన రెవెన్యూ విధానం, వారు ప్రోత్సహించిన హింసా విధానం.
- రంపా ఏజెన్సీ ప్రాంతానికి అధిపతిగా (పరిపాలనాధికారిగా) మన్సబ్‌దార్ ఉండేవాడు. ఇతనికి సహాయంగా ముత్తేదార్లు ఉండేవారు.
- రంపా ఏజెన్సీ ప్రాంత అధిపతిగా మాధవతి రామ భూపతిదేవ్ ఉండేవాడు. ఇతడు నిరంకుశంగా పరిపాలన చేశాడు. ఇదే సమయంలో మద్రాసు ప్రభుత్వం కొండ జాతులవారికి తాటి చెట్ల నుంచి కల్లు తీసే హక్కులను రద్దు చేస్తూ చట్టం చేసింది.
- దీంతో విసుగెత్తిన గిరిజనులు తమ సహజ హక్కుల రక్షణ కోసం చంద్రయ్య సర్దార్ జంగన్, పురికాంత సాంబయ్య, కారుతిమ్మన దొర, అంబుల్‌రెడ్డి మొదలైనవారి నేతృత్వంలో గిరిజన తిరుగుబాటును లేవదీశారు.
- ఈ తిరుగుబాటులో అడ్డ తీగల పోలీస్ స్టేషన్‌పై చంద్రయ్య దళం దాడి చేసి దగ్ధం చేసింది. విషయం గ్రహించిన మద్రాసు ప్రభుత్వం తిరుగుబాటును అణచడానికి ‘సవ్లెవన్’ అనే అధికారిని రంపా ఏజెన్సీకి పంపింది.
- కారణం తెలుసుకున్న ప్రభుత్వం రామభూపతి దేవ్‌ను మన్సబ్‌దార్ పదవి నుంచి తొలగించింది. తిరుగుబాటు వల్ల గిరిజనుల పోరాట పటిమ స్పష్టమైంది.

**జమీందారీ, రైతు ఉద్యమాలు**

- కారన్‌వాలీస్ ప్రవేశపెట్టిన శాశ్వత భూమి శిస్తు నిర్ణయ పద్ధతి వల్ల దేశంలో జమీందారీ వ్యవస్థ అవతరించింది. ఈ జమీందారీ వ్యవస్థ బెంగాల్‌లో అమలు చేశారు. దాంతో మద్రాసు రాష్ట్రంలో కూడా జమీందారీ వ్యవస్థ అవతరించింది.
- శ్రీకాకుళం జిల్లా నుంచి చిత్తూరు జిల్లా వరకు అనేక జమీనులు ఏర్పడినవి. ఈ జమీనుల్లోని రైతు పరిస్థితి దుర్భరంగా ఉండేది. జమీన్‌దారీలు ఏర్పడిన తర్వాత భూమిపై హక్కు ఎవరిది అనే ప్రశ్న ఉత్పన్నమైంది.
- రైతు భూమి తనదని వాదించగా జమీందారు తనదని భావించేవారు. జమీందార్లు తమ ఇష్ట ప్రకారం అధిక పన్నులు వసూలు చేసేవారు. ఎదిరించిన వారిని అనేక బాధలకు గురి చేసేవారు.



- గాంధీ నాయకత్వంలో జరుగుతున్న సహాయ నిరాకరణ ఉద్యమ కాలంలో చీరాల-పేరాల ఉద్యమం, పల్నాటి పుల్లరి వ్యతిరేక ఉద్యమం, పెదనందిపాడు పన్ను నిరాకణోద్యమం జరిగాయి. ఈ ఉద్యమాలు దేశంలోని రైతులందరికీ ధైర్యాన్ని కలగజేశాయి.

**పల్నాటి పుల్లరి సత్యాగ్రహం**

- పల్నాటిలో వెల్దుర్తి, శిరిగిరిపాడు మొదలగు అటవీప్రాంత గ్రామాలపై ప్రభుత్వం పుల్లరి పెంచగా ప్రజలు పుల్లరి కట్టకుండా పశువులను మేపారు. అందువల్ల ప్రభుత్వాధికారులు ప్రజల పశువులను బందెల దొడ్లలో తోలారు.
- 1921, సెప్టెంబర్ 22న మందాల గ్రామంలో కన్నెగంటి హనుమంతు అనే రైతు పశువులను ప్రభుత్వాధికారులు తోలుకొని పోతుండగా ప్రజలు అడ్డగించారు. అందుకు పోలీసులు కాల్పులు జరపగా హనుమంతు మరణించాడు.

**మునగాల జమీందారు**

- మునగాల సంస్థానాధీశుడు వెంకట రంగారావు. ఆయన 1900లో చిన్నతనంలోనే జమీందారై 1948లో జమీందారీ రద్దయ్యేంతవరకు జమీందారుగా కొనసాగాడు.
- ఇతనికి కలవ కోవ అనే గ్రామంలో 22 ఎకరాల మాగాణి ఉంది. కోతలప్పుడు కూలీలకు 80 శేర్లు ఇస్తానని చెప్పి పని ఐపోయిన తర్వాత 60 శేర్లు ముక్కిపోయిన ధాన్యాన్ని కొలుస్తానన్నాడు. అందుకు కూలీలు అంగీకరించలేదు. దాంతో వివాదం మొదలైంది.
- కలెక్టర్ జోక్యం చేసుకొని కూలీలకు 80 శేర్ల ధాన్యాన్ని కొలిపించాడు.
- నాటి కాంగ్రెస్ సెక్రటరీ గొట్టిపాటి బ్రహ్మయ్య రైతులకు, జమీందారుకు సయోధ్య కుదిర్చాడు. దానికి బ్రహ్మయ్య అవార్డు అని పేరు.

**వెంకటగిరి జమీందారు**

- వెంకటగిరి జమీందారీ రాజేంద్రుడు. నాటి జమీందారీ సంఘానికి అధ్యక్షుడు, మద్రాసు అసెంబ్లీ సభ్యుడు. కానీ 1937లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయాడు.
- తన సంస్థానం ప్రజలే ఓడించారని కక్షతో పాళెం కోట వద్ద ఉన్న పనపకోన అనే అడవిలో రైతులు పశువులు మేపడానికి వీల్లేదని దిగ్బంధం చేశాడు.
- అందుకు కోపగించిన పాళెంకోట, తీర్థంపాడు గ్రామ స్త్రీలు అతడు కాపలా పెట్టిన పోలీసులు, దివానం సైనికుల మీద దాడిచేసి తరిమి కొట్టారు. పోలీసులు ఆ స్త్రీలపై కేసు పెట్టగా కోర్టు కొట్టివేసింది.

**రైతుల తిరుగుబాట్లు**

- బ్రిటిష్ పాలన ఫలితంగా మిగిలిన రంగాల కంటే వ్యవసాయ రంగం బాగా నష్టపోయింది. బ్రిటిష్ వారి కొత్త భూమిశిస్తు విధానాం, వాణిజ్య పంటల ప్రాధాన్యం, అధిక వడ్డీరేట్లు రైతులను మరిన్ని సమస్యల్లోకి నెట్టి తిరుగుబాట్లకు దారి తీశాయి.

**నీలిమందు విప్లవం 1859-60**

- బెంగాల్ భూస్వాముల నుంచి విస్తారమైన భూములు కౌలుకు తీసుకున్న యూరోపియన్లు వాటిలో నీలిమందు పంటను పండించాలని రైతుల్ని నిర్బంధించారు.
- నీలిమందు పంట వల్ల ప్రతిఫలం సరిగా లభించకపోయినా దాన్నే పండిచాల్సి రావడం రైతుల్లో అసంతృప్తికి దారి తీసింది.
- ఫలితంగా జరిగిన తిరుగుబాటుకు విష్ణుచరణ్ విశ్వాస్, దిగంబర్ విశ్వాస్ నాయకత్వం వహించారు.
- మొదటిసారి కలకత్తాలోని మేధావి వర్గం తిరుగుబాటును సమర్థించింది. జమీందార్లు, క్రైస్తవ మిషనరీలు కూడా సహకరించాయి.
- నీలిమందు తోటల యజమానుల దాష్టీకాన్ని దీనబంధు మిత్ర తన నీల్‌దర్బార్ గ్రంథంలో బట్టబయలు చేశాడు.
- ప్రభుత్వం తిరుగుబాటును అణచివేసినప్పటికీ రైతుల పట్ల సంయమనంతో వ్యవహరించింది.

**పాబ్నా తిరుగుబాటు 1872-76**

- తూర్పు బెంగాల్‌లో జమీందార్లు ఉన్నట్లుండి శిస్తు పెంచడంతో రైతులు సాయుధ తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. సైన్యం తిరుగుబాటును అణచివేసింది.
- 1859లో జారీ చేసిన చట్టం 10ని రద్దు చేసి కౌలుదారుల హక్కులను రక్షించే చట్టం 8ని పునరుద్ధరించారు.

**దక్కన్ తిరుగుబాటు- 1879**

- దక్కన్‌లోని రైత్వారీ విధానం వల్ల రైతులు నగదు రూపంలో శిస్తు చెల్లించాల్సి వచ్చింది.
- పంటలు పాడైనా శిస్తులో మార్పు ఉండేది కాదు.
- ఫలితంగా వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు చేసి భూమిని కోల్పోయారు.
- 1865 తర్వాత పత్తి ధరలు పడిపోవటం రైతుల్ని బాగా నష్టపరిచింది.
- పూనా, అహ్మద్‌నగర్‌లో తిరుగుబాట్లు ప్రారంభమయ్యాయి. దీనికి కూడా మేధావుల మద్దతు లభించినట్లు మరాఠీ పతాక ‘దైవాన్ చక్షు’ పేర్కొన్నది.
- దక్కన్ వ్యవసాయదారుల సహాయ చట్టం ద్వారా అధిక వడ్డీలపై, భూముల స్వాధీనం పైనా ఆంక్షలు విధించారు.

**బెంగాల్ కౌలుదారుల చట్టం-1885**

- 12 సంవత్సరాలు ఒకే గ్రామంలో ఉండి భూమిని కౌలుకు చేస్తే రైతుకు ఆ భూమి మీద ఆక్యుపెన్సీ రైట్స్‌ను కల్పిస్తూ చేసిన చట్టం. ఈ చట్టం ద్వారా రైతు ఆ భూమిని మరొకరికి బదిలీ చేయడానికి గానీ, కౌలుకు ఇవ్వడానికి గానీ లేదు.
- వడ్డీ వ్యాపారుల జులుం పెరిగింది.
- భూములను వడ్డీ వ్యాపారులు స్వాధీనం చేసుకున్నారు. 1902లో ప్రభుత్వం ఈ చట్టం ద్వారా వారి ఆట కట్టించింది.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎస్‌బీఐలో ఖాళీలు..

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో స్పెషలిస్ట్ కేడర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 169
- పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్ (ఇంజినీర్)
- విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, ఫైర్
- అర్హతలు: సంబంధిత బ్రాంచీలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 12
- వెబ్‌సైట్: https://bank.sbi

### సీడాక్ బెంగళూరులో...

**బెంగళూరులోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 91
- పోస్టులు: ప్రాజెక్ట్ మేనేజర్, సీనియర్ ప్రాజెక్ట్ ఇంజినీర్, లీడర్-సిస్టమ్ సాఫ్ట్‌వేర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: డిసెంబర్ 5
- వెబ్‌సైట్: https://www.cdac.in

### ఓయూలో డిప్లొమా కోర్సులు...

**హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ జర్మన్ విభాగం కింది కోర్సుల్లో ప్రవేశానికి ప్రకటన విడుదల చేసింది.**

- కోర్సులు: ఫ్రెంచ్/జర్మన్‌లో డిప్లొమా (జూనియర్/సీనియర్)
- కాలవ్యవధి: నాలుగు నెలలు
- అర్హతలు: జూనియర్ డిప్లొమాకు ఇంటర్, సీనియర్ డిప్లొమాకు జూనియర్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: నవంబర్ 30
- వెబ్‌సైట్: https://www.osmania.ac.in

### పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కందరీయ మహాదేవ శివాలయాన్ని నిర్మించినవారు?



**నవంబర్ 18 తరువాయి**

53. మౌర్యుల కాలంలో సారవంతమైన అధిక జనసాంద్రత ఉన్న ప్రాంతం?
1) తమిళనాడు తీరం
2) మాళ్వా
3) హిందూకుష్ ప్రాంతం
4) మధ్య భారతదేశం

54. కింది వాటిలో మౌర్యుల ప్రాదేశిక రాజధాని?
1) కౌశాంబి 2) ఢిల్లీ
3) సువర్ణగిరి 4) రాజ్‌గిర్

55. వాసిష్టీపుత్ర పులోమావి ఏ వంశానికి చెందినవాడు?
1) ఇక్ష్వాకులు 2) మౌర్యులు
3) పల్లవులు 4) శాతవాహనులు

56. శాతవాహనుల కాలంలో ఏ విదేశీ రాజ్యంతో వ్యాపారం వృద్ధి చెందింది?
1) పర్షియన్ 2) చైనా
3) రోమ్
4) తూర్పు ఇండియా

57. స్థూపాలు నిర్మించినవారు?
1) హిందువులు 2) బౌద్ధులు
3) జైనులు 4) పర్షియన్‌లు

58. విదేశీ వస్తువులు లభించే ప్రాంతం?
1) పాటలీపుత్రం 2) తక్షశిల
3) ఉజ్జయిని 4) సువర్ణగిరి

59. వేపుర గ్రామం శాతవాహనుల రాజ్యంలో ఏ జనపదంలో ఉంది?
1) స్కంధనాగ 2) మామాలా
3) గోవర్ధన 4) పైఠాన్

60. ఇక్ష్వాకు కుటుంబంలోని మహిళలు ఎవరిని ఆరాధించారు?
1) శివుడు 2) జైన గురువులు
3) బౌద్ధ గురువులు 4) రాముడు

61. శంకరాచార్యులు బోధించిన తత్వం?
1) అద్వైతం 2) ద్వైతం
3) విశిష్టాద్వైతం 4) సూఫీ

62. ముక్తికి విష్ణువు మీద గాఢమైన భక్తి ఉత్తమ సాధనమని విశ్వసించింది?
1) శంకరాచార్యుడు
2) రామానుజుడు
3) రామానందుడు 4) కబీర్

63. వీరశైవ మతాన్ని వ్యాప్తి చేసింది?
1) తులసీదాసు 2) బసవన్న
3) శంకరాచార్యుడు 4) శంకరదేవుడు

64. వీరశైవం బోధించని అంశం?
1) స్త్రీల పట్ల వివక్ష చూపరాదు
2) విగ్రహారాధన వ్యతిరేకించాలి
3) కులవ్యవస్థ పాటించాలి
4) అన్ని క్రతువులు వ్యతిరేకించాలి

65. మహారాష్ట్రలో భక్తి ఉద్యమాన్ని వ్యాప్తి చేసిన అంటరాని మహర్ వంశస్థులు?
1) ఏక్‌నాథ్ 2) జ్ఞానేశ్వర్
3) తుకారాం
4) చోఖామేళుని కుటుంబం

66. బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే అనే గేయం ద్వారా మానవుల మధ్య ఆర్థిక, కుల రంగ వ్యత్యాసాలు లేవని తెలియజేసింది?
1) కంచర్ల గోపన్న
2) చైతన్య మహాప్రభు
3) అన్నమాచార్యుడు
4) మీరాబాయి

67. వేంకటేశ్వరస్వామిపై 32,000 కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు?
1) క్షేత్రయ్య
2) తాళ్లపాక అన్నమాచార్యులు
3) కంచర్ల గోపన్న
4) బమ్మెర పోతన

68. కృష్ణున్ని పూజించే హరేకృష్ణ మంత్రాన్ని బహుళ ప్రచారంలోకి తీసుకొచ్చింది?
1) రామానుజుడు
2) కంచర్ల గోపన్న
3) చైతన్య మహాప్రభు
4) అన్నమాచార్యులు

69. కర్ణాటక సంగీతంలో కీర్తనలు స్వరపరిచింది?
1) చైతన్య మహాప్రభు
2) కంచర్ల గోపన్న
3) అన్నమాచార్యులు
4) బమ్మెర పోతన

70. దాశరథి శతకం రచయిత?
1) బమ్మెర పోతన
2) కంచర్ల గోపన్న
3) అన్నమాచార్య
4) చైతన్యమహాప్రభు

71. తులసీదాసు ‘రామచరితమానస్’ను ఏ భాషలో రచించాడు?
1) హిందీ 2) అవధీ
3) ప్రాకృతం 4) సంస్కృతం

72. మీరాబాయి ఎవరి శిష్యురాలు?
1) దాదుదయాళు 2) రవి దాసు
3) శంకర దేవుడు 4) తులసీదాసు

73. నాయ్‌ఘర్ పేరుతో భగవాన్నామ మందిరాలు ఏర్పాటు చేసింది?
1) శంకర దేవుడు 2) తులసీదాసు
3) మీరాబాయి
4) చైతన్యమహాప్రభు

74. మహారాష్ట్రలో భక్తి సంప్రదాయానికి ముఖ్య కేంద్రం?
1) ఎల్లోరాలోని శివుడు
2) షిరిడిసాయి
3) పండరీపురంలోని విఠలుడు
4) నాసిక్ లోని కృష్ణుడు

75. యముడు నచికేతుడి సంవాదం ఎందులో ఉంది?
1) మాండుక్యోపనిషత్
2) కఠోపనిషత్
3) జబలోపనిషత్
4) బృహదారణ్యకోపనిషత్

76. కింది వారిలో శైవులు?
1) ఆళ్వార్లు 2) థేరవాదులు
3) అజీవకులు 4) నయనార్లు

77. కుతుబ్ మినార్‌లోని మొదటి అంతస్తును నిర్మించింది?
1) ఇల్‌టుట్‌మిష్
2) కుతుబుద్దీన్ ఐబక్
3) బాల్బన్
4) సుల్తానా రజియా

78. కందరీయ మహాదేవ శివాలయాన్ని నిర్మించింది?
1) ధంగదేవుడు 2) యశోవర్మ
3) జయ శక్తి 4) జయదేవుడు

79. రెండు నిలువు స్తంభాలపై అడ్డంగా దూలాలు ఉంచి పైకప్పును అమర్చే విధానం?
1) ఆర్కుమేట్ 2) తాపీబంద్
3) ఇండియన్ ఆర్ట్ 4) ట్రాబీట్

80. ఎత్తయిన శిఖరం కలిగిన రాజరాజేశ్వర ఆలయం ఎక్కడ ఉంది?
1) ఎల్లోరా 2) తంజావూరు
3) కంచి 4) హంపి

81. సొరంగాల పైకప్పులు, గుమ్మటాల పైకప్పులు నిర్మించే విధానం?
1) ట్రాబేట్ 2) తాపీ పద్ధతి
3) ఆర్కుమేట్ 4) పర్షియన్ శైలి



82. పాండ్యుల రాజధాని?
1) కంచి 2) హంపి
3) తంజావూరు 4) మధుర

83. సోమనాథ్ దేవాలయాన్ని దోపిడీ చేసింది?
1) మహ్మద్ గజినీ
2) మహ్మద్ ఘోరీ
3) మహ్మద్ బీన్‌ఖాసి
4) మహ్మద్ బీన్ తుగ్లక్

84. మహానవమి దిబ్బ నిర్మాణం ఎవరు చేశారు?
1) కాకతీయులు
2) విజయనగర పాలకులు
3) వేంగి చాళుక్యులు
4) రెడ్డి రాజులు

85. విజయనగర రాజులు నిర్మాణాల లక్షణం?
1) మొదటి అంతస్థు గ్రానైట్‌తో నిర్మాణం
2) మిగిలిన అంతస్థులు సున్నం, ఇటుకలతో నిర్మాణం
3) రాజగోపురం ఎత్తుగా, గర్భగుడి గోపురం తక్కువ ఎత్తులో నిర్మాణం
4) పైవన్నీ

86. ఢిల్లీ ఎర్రకోట నిర్మించింది?
1) అక్బర్ 2) షాజహాన్
3) జహంగీర్ 4) ఔరంగజేబు

87. కుతుబ్ మినార్ నిర్మాణాన్ని పూర్తి చేసింది?
1) కుతుబుద్దీన్ ఐబక్
2) బాల్బన్ 3) ఇల్‌టుట్‌మిష్
4) షాజహాన్

88. అశోకుడు నిర్మించిన సారనాథ్ స్తూపం ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఉత్తరప్రదేశ్
3) బీహార్ 4) జార్ఖండ్

89. క్రీడాప్రాంగణాన్ని పోలిన నిర్మాణాన్ని ఎక్కడ గమణించవచ్చు?
1) అమరావతి 2) భట్టిప్రోలు
3) శాలిహుండం
4) నాగార్జున కొండ

90. మధ్యప్రదేశ్‌లోని సాంచి స్థూపాన్ని నిర్మించింది?
1) అశోకుడు 2) చంద్రగుప్తుడు
3) హర్షుడు 4) కనిష్కుడు

91. బుద్ధుని అస్థిక కలిగిన స్థూపం ఎక్కడ ఉంది?
1) నాగార్జున కొండ 2) అమరావతి
3) భట్టిప్రోలు 4) నేలకొండపల్లి

92. నీలగిరి అనే ఏనుగును బుద్ధుడు శాంతింపజేసే దృశ్యం కలిగిన శిల్పం ఎక్కడ ఉంది?
1) అమరావతి 2) కనగనహళ్లి
3) సాంచీ
4) నాగార్జున కొండ

93. బుద్ధుని సంఘంలో ప్రవేశానికి అనుమతి పొందిన క్షురకుడు?
1) దేవత్తుడు 2) ఆనందుడు
3) ఉపాలి 4) నీలగిరి

94. బౌద్ధ భిక్షువులు నివసించే పీఠాలు?
1) స్థూపం 2) విహారం
3) చైత్యం 4) ఆరామం

95. నలంద విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించిన చైనా యాత్రికుడు?
1) ఇత్సింగ్ 2) హుయాన్‌త్సాంగ్
3) ఫాహియాన్ 4) హ్యూలి

96. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏ కోవకు చెందినవి?
1) ప్రత్యక్ష ప్రజాస్వామ్యం
2) ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం
3) కులీన ప్రజాస్వామ్యం
4) నియంతృత్వ ప్రజాస్వామ్యం

97. కింది వాటిలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్షణం కానిది?
1) ఒక నిర్ణీత జనాభాకు ఒక ప్రతినిధిగా ఎన్నుకొంటారు
2) ఒక నిర్ణీత కాలానికి ఎన్నికలు జరుగుతాయి
3) ఎన్నికైన ప్రతినిధులు ప్రజల పక్షాన నిర్ణయాలు తీసుకుంటారు
4) ఓటు హక్కు కొన్ని వర్గాలకే కల్పిస్తారు

98. ప్రజాస్వామ్యాన్ని గొప్పగా నిర్వచించిన అబ్రహం లింకన్ ఏ దేశానికి చెందినవాడు?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్
3) రష్యా 4) అమెరికా

99. కింది వాటిలో స్థానిక ప్రభుత్వానికి ఉదాహరణ?
1) గ్రామపంచాయతీ
2) అసోం ప్రభుత్వం
3) రైల్వేస్టేషన్
4) తపాలా కార్యాలయం

100. నగర పంచాయతీలో ఉండే జనాభా పరిమాణం?
1) 10,000 - 20,000
2) 20,000 - 40,000
3) 20,000 - 30,000
4) 20,000 - 50,000

101. మేయర్ ఏ పరిపాలనా విభాగానికి అధిపతి?
1) పురపాలక సంఘం
2) నగరపాలక కార్పొరేషన్
3) నగర పంచాయతీ
4) మండల పరిషత్

102. పురపాలక సంఘాల్లో చెత్తను తొలగించడానికి అనుసరిస్తున్న నూతన విధానం?
1) సబ్ కాంట్రాక్టింగ్ విధానం
2) సబ్ క్లియరింగ్ విధానం
3) సబ్ గ్రేడింగ్ విధానం
4) సబ్ కలెక్టింగ్ విధానం

103. వేములవాడలో ఆకాశగంగ అనే మంచి నీటి సరఫరా వ్యవస్థ ఏ పథకంలో భాగంగా నిర్మించారు?
1) స్వజల ధార 2) జీవన ధార
3) గంగాజల ధార 4) కాశీజల ధార

104. వేములవాడ నగర పంచాయతీగా మార్చిన సంవత్సరం?
1) 1989 2) 1996
3) 2005 4) 2011

105. కింది వాటిలో సంస్కృతిని గురించి తెలిపేది?
ఎ. పండుగలు బి. వస్త్రధారణ
సి. ఆహారం డి. భాష
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

106. స్వాహిలి భాష ఏ ప్రాంతానికి చెందినది?
1) ఆఫ్రికా 2) ఉత్తర అమెరికా
3) భారతదేశం 4) ఆగ్నేయాసియా

107. ద్రావిడ భాష నుంచి ఆవిర్భవించిన భాష?
1) తెలుగు 2) కన్నడ
3) గోండు 4) మరాఠీ

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 53.2 | 54.3 | 55.4 | 56.3 |
| 57.2 | 58.2 | 59.1 | 60.3 |
| 61.1 | 62.2 | 63.2 | 64.3 |
| 65.4 | 66.3 | 67.2 | 68.3 |
| 69.2 | 70.2 | 71.2 | 72.2 |
| 73.1 | 74.3 | 75.2 | 76.4 |
| 77.2 | 78.1 | 79.4 | 80.2 |
| 81.3 | 82.4 | 83.1 | 84.2 |
| 85.4 | 86.2 | 87.3 | 88.2 |
| 89.4 | 90.1 | 91.3 | 92.1 |
| 93.3 | 94.2 | 95.2 | 96.2 |
| 97.4 | 98.4 | 99.1 | 100.2 |
| 101.2 | 102.1 | 103.1 | 104.4 |
| 105.3 | 106.1 | 107.4 | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్